అధ్వానంగా రోడ్లు

- కొత్తపల్లి, శ్రీగాధ గ్రామాల రోడ్లు గుంతలమయం
- వాహనదారులకు తప్పని తిప్పలు
- మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి



గుంతలమయంగా కొత్తపల్లి రోడ్డు

గంభీరావుపేట: గ్రామీణ రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో అడుగడుగునా ఏర్పడిన గుంతలతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి, శ్రీగాధ గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. తారు లేచిపోవడం, గుంతలు ఏర్పడడంతో ఈ ఊళ్లకు వెళ్లాలంటేనే ప్రజలు జంకుతున్నారు. గుంతలతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

⇨ సిద్దిపేట, కామారెడ్డి ప్రధాన రహదారి నుంచి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. గుంతల్లో వర్షపునీరు నిలవడంతో అవి కనిపించక వాహనదారులు అదుపు తప్పి కిందపడి గాయాలపాలైన సంఘటనలున్నాయి. ఈ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయంగా మారిందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

⇨ కొత్తపల్లి గ్రామం నుంచి రాజుపేట మీదుగా శ్రీగాధకు వెళ్లే రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా మారింది. నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. కామారెడ్డి జిల్లాను కలిపే రోడ్డు కావడంతో జిల్లాలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రోడ్డు గుండానే కామారెడ్డి జిల్లా బీబీపేట, దోమకొండ మండలాల్లోని గ్రామాలకు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుపూర్తిగా దెబ్బతినడంతో ప్రయాణం నరకంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



సిద్దిపేట, కామారెడ్డి ప్రధాన రహదారి నుంచి కొత్తపల్లికి వచ్చే బీటీ రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది. సంబంధిత శాఖ అధికారులు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలి. వాహనదారులు రోడ్డుపై గుంతలతో ఇబ్బంది పడుతున్నారు.

– పెద్దూరి వర్షాగౌడ్, కొత్తపల్లి

డబుల్ రోడ్డుగా మార్చాలి



కొత్తపల్లి రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చాలని పలుసార్లు ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేస్తున్నా ప్రయోజనం లేదు. రోడ్డు కోసం గ్రామస్తులతో కలిసి త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం. డబుల్ రోడ్డుగా మార్చి, సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

– గౌటే గణేశ్, కొత్తపల్లి



కోనరావుపేట: మండలకేంద్రం శివారులో నిర్మిస్తున్న కల్వర్టు పనులు జాప్యం కావడంతో రవాణాకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండలకేంద్రానికి ప్రతీరోజూ వచ్చే వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్టు పనులు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలి. – నేరెళ్ల తిరుపతి, ఎగ్లాస్‌పూర్

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : వరప్రసాద్
డీఈఈ ఆర్అండ్‌బీ, సెల్‌నెం: 6302373889

వాట్సాప్ చేయండి..
మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

క్లుప్తంగా

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న చిక్కాల రామారావు

సిరిసిల్లటౌన్: సహకార విద్యుత్ సరఫరా సంఘం(సెస్)లో పనిచేసి అనారోగ్యంతో లైన్‌మెన్ మృతిచెందగా బాధిత కుటుంబానికి సంస్థ చేయూత అందించింది. తంగళ్లపల్లి మండలంలో లైన్‌మెన్‌గా గిరి రాములు విధులు నిర్వహిస్తూ కొద్దిరోజుల క్రితం మృతిచెందు. టెర్మినల్ బెనిఫిట్స్ సంబంధిత రూ. 5,58,020 విలువైన చెక్కును సెస్ చైర్మన్ చిక్కాల రామారావు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

మహనీయుల విగ్రహాలకు నివాళి

సిరిసిల్లటౌన్: పట్టణ బీజేపీ కమిటీ, మహిళా విభాగం ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలో మహాత్ముల విగ్రహాలను శుద్ధిచేశారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ముందస్తుగా స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల విగ్రహాలు శుద్ధిచేసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్, కన్వీనర్ లాగల భాగయ్య, పల్లికొండ నర్సయ్య, దేవయ్య, మోర శ్రీహరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు వేముల వైశాలి, జిల్లా ఉపాధ్యక్షురాలు పండుగ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం



తంగళ్లపల్లి: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఇందిరమ్మ కాలనీలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మూడు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరుగుతూ డ్రైడే నిర్వహించారు. దోమల నివారణకు డ్రైనేజీల్లో స్ప్రే చేసి ఆయిల్ బాల్స్ వేశారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు దీప్తి, హెల్త్ సూపర్‌వైజర్ కె.ప్రమీల, ఏఎన్‌ఎంలు జ్యోతి, ప్రమీల, సతీశ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి అనూష, తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



విద్యార్థిని పాఠం చదివిస్తున్న ఎంఈవో

ముస్తాబాద్: మండలంలోని వెంకట్రావుపల్లి, సేవాలాల్‌తండా ప్రాథమిక పాఠశాలలను గురువారం తనిఖీ చేసినట్లు ఎంఈవో రాజిరెడ్డి తెలిపారు. విద్యార్థుల హాజరుశాతం పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులతో పాఠాలు చదివించి, వారి సామర్థ్యాలను పరిశీలించామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంఈవో సూచించారు. మౌలిక వసతులపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

'ఆదర్శ'లో మాక్‌పోలింగ్



ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు గురువారం మాక్‌పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఓటర్లుగా తమ ఓటును వినియోగించుకున్నారు. మాక్ పోలింగ్‌తో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కలుగుతుందని ప్రిన్సిపాల్ గంగాధర్ తెలిపారు. కార్యక్రమంలో రాజశేఖర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ అభియాన్

వీర్నపల్లి: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో వైద్యురాలు సారియా అంజుమ్ ఆధ్వర్యంలో గురువారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ జిల్లా సూపర్‌వైజర్ మహిపాల్ పాల్గొని మాట్లాడారు. రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వంటి లక్షణాలున్నవారు పరీక్షలు చేయించుకోవాలన్నారు 55 మందిపైగా స్క్రీనింగ్ పరీక్షలు చేశామని, 18 మంది అనుమానితుల నుంచి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు తెలిపారు. ఎంఎల్ హెచ్‌పీ బాలకృష్ణ, ఏఎన్‌ఎంలు సుజాత, కీర్తి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటిపై జెండా ఎగురవేయాలి



తంగళ్లపల్లిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



బోయినపల్లిలో తిరంగా ర్యాలీ..

తంగళ్లపల్లి: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని సిరిసిల్ల మాజీ మున్సిపల్ అధ్యక్షుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆడెపు రవీందర్ అన్నారు. గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావుతో కలిసి మండలకేంద్రంలోని మహాత్మా గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలను శుద్ధిచేశారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలకేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కోల అంజనేయులు, జిల్లా సభ్యులు ఒక్కసెట్టి రాజేందర్, ఇటుకల మహేందర్, మండల నాయకులు రాజు, ఆశీర్వాద్, ప్రశాంత్, శ్రీనివాస్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ నిర్వహించారు. హన్‌మాన్ ఆలయం నుంచి పాతబస్టాండ్ వరకు జాతీయ పతాకాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా మండల కన్వీనర్ ఎదునూరి గోపికృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజాగౌడ్, దీటి సత్తయ్య, మీససంజీవ్, మహేశ్వరి, చిట్నేని శ్రీను, మల్లేశ్, కృష్ణ, తిరుపతి, కార్తీక్‌రెడ్డి, మీస శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడు రాంచంద్రా రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, గణేశ్, బుగ్గారెడ్డి, యాదగిరి, సంజీవరెడ్డి, శ్రీశైలం, లక్ష్మారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కిరణ్‌నాయక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రధాని మోదీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా మండలకేంద్రంలోని రామాలయం నుంచి నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు అశోక్, రాజురి కిరణ్, మెరుపుల గంగాధర్, కందారపు వెంకటేశ్, సింగరి వెంకటేశ్, కిరణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: నిజామాబాద్‌లో గ్రామంలో బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ గ్రామానికి చెందిన ఆర్మీ సైనికుడు ముష్కం వంశీని ఘనంగా సన్మానించారు. ప్రోగ్రాం కన్వీనర్ పురుషోత్తం రావు, నాయకులు బైరగోని సురేశ్, తీగల జయశ్రీ, పాలకుర్తి శ్రీనివాస్, నందగిరి నారాయణ, మహేందర్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ



రేషన్‌కార్డు మంజూరుపత్రాలు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తంగళ్లపల్లి : నిరుపేదలకు రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్ అన్నారు. గురువారం మండలంలోని అంకుసాపూర్‌లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరుపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కంకణాల లక్ష్మణ్, రాజేశం, బైరి శ్రీనివాస్ రెడ్డి, బలసాని రాజు, భానుచందర్, సాయిరెడ్డి, బాల్‌రెడ్డి, ఎల్లారెడ్డి, రాంప్రసాద్, సంజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలకు కృషి



జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ కార్డు అందిస్తున్న కేకే మహేందర్ రెడ్డి

సిరిసిల్లటౌన్: జర్నలిస్టుల విధులు కత్తిమీద సాము లాంటిదని సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే.మహేందర్‌రెడ్డి అన్నారు. ఆయన సొంత నిధులతో పట్టణ జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించగా సంబంధిత కార్డులను గురువారం ప్రెస్‌క్లబ్‌లో అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటారన్నారు. ప్రభుత్వపరంగా జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణాలకు కృషి చేస్తానన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆకుల జయంత్‌కుమార్, సీనియర్ పాత్రికేయులు కరుణాల భద్రాచలం, టీవీ నారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్, గడ్డం నర్సయ్య, జర్నలిస్టులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు

ఇల్లంతకుంట: మండలంలోని పొత్తూరులో ఫర్టిలైజర్ దుకాణాలు, కేడీసీఎంఎస్ దుకాణాల్లో గురువారం కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనధికారికంగా గోదాముల్లో నిల్వ ఉంచిన యూరియా, రసాయన ఎరువులు రూ.19లక్షల 71,514 విలువగల ఎరువుల అమ్మకాలు నిలిపిసినట్లు అధికారులు తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దినేశ్ చంద్రారెడ్డి, అనిల్‌కుమార్, వరుణ్ ప్రసాద్, మండల వ్యవసాయాధికారి సురేశ్ రెడ్డి, పాల్గొన్నారు.

పంట ధ్వంసం.. పలువురిపై కేసు

కోనరావుపేట: అకారణంగా పత్తి చేను ధ్వంసం చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. మండలంలోని సుద్దాలకు చెందిన మెండే ఎల్లయ్య అనే రైతుకు చెందిన సర్వే నెంబర్ 403 లో ఎకరం 30 గుంటలు ఉండగా అందులో పత్తిచేను సాగు చేస్తున్నాడు. ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్‌కు చెందిన కుడుకల రాములు, ఎల్లయ్య, మంజుల మరికొందరు ఎల్లయ్య పత్తి చేను ధ్వంసం చేశారు. వారిపై బాధితుడు ఫిర్యాదు చేయగా ఎస్సై విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా తీజ్ వేడుకలు



వీర్నపల్లి: బాబాయి చెరువు తండాలో తీజ్ సంబరాల్లో గిరిజన యువతులు



గంభీరావుపేట: గోధుమ నారుతో చిన్నారులు

గంభీరావుపేట/కోనరావుపేట/వీర్నపల్లి: గంభీరావుపేట, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, మండలాల్లో గురువారం తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేట తండా, ఎల్లారెడ్డిపేట మండలంలోని బాకూర్‌పల్లి, దేవునిగుట్ట, గుంటపల్లి, బుగ్గరాజేశ్వర, కిష్టానాయక్ తండా, కోనరావుపేట, వీర్నపల్లి మండలాల్లోని పలు గిరిజన తండాల్లో తీజ్ వేడుకలు నిర్వహించారు. గిరిజనులు సంప్రదాయ దుస్తులతో సందడి చేశారు. ఆయా తండాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తొమ్మిది రోజులుగా పూజిస్తున్న గోధుమ నారును తీసుకెళ్లి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.



సిరిసిల్ల టౌన్: పెద్దూరు పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



చందుర్తి : ఎస్గల్ పాఠశాలలో..



వేములవాడ అర్బన్: వేములవాడ పట్టణంలో..



బోయినపల్లి : తడగొండలో ప్రభుత్వ పాఠశాలలో..

ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



వేములవాడ : ఓ ప్రైవేట్ పాఠశాలలో



వేములావడ రూరల్: గోపిక వేషధారణలో చిన్నారి

సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీలను నియమించాలి



విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం ఇస్తున్న జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్‌ను జిల్లా పీఈటీలు కోరారు. గురువారం ఆయనను పేట ప్రతినిధులు కలిసి కేజీబీవీ, మోడల్ స్కూల్ పీఈటీల సమస్యలు వివరించారు. ప్రతీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పీఈటీ పోస్టులు మంజూరు చేయాలని, పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే మండల, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొనే విద్యార్థులకు రవాణా ఖర్చులు, భోజన సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉపాధ్యాయ పదోన్నతుల్లో అర్హత కలిగిన వ్యాయామ ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు కల్పించాలని కోరారు. టీజీపేట రాజన్న సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు రవి కుమార్, కార్యవర్గ సభ్యులు నరేశ్, పరుశురాములు, శ్యాంసుందర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల అరెస్టు అప్రజాస్వామికం



బోయినపల్లిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామంలో పోడు రైతులకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ నేతల అక్రమ అరెస్టులను, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకోవడాన్ని పార్టీ నేతలు ఖండించారు. గురువారం సిరిసిల్ల నేతన్న చౌక్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టగా ఆయన మాట్లాడారు. ప్రవీణ్‌కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు సూర్య, అనిల్ గౌడ్, వేణు, ఎస్.కె అప్రోచ్, ఎర్రబెల్లి జస్వంత్, మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ అక్రమమని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కొంకటి శేఖర్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. పోడు భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని మద్దతు తెలిపినందుకు ప్రవీణ్ కుమార్‌ను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, బోయిని రాజు, ముద్దం రవి, కన్నం సాగర్, శేఖర్, లక్ష్మారెడ్డి, కన్నం అనిల్, దుర్గయ్య, సుధాకర్, కట్కూరి అంజనేయులు, సాయి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• టెక్స్‌టైల్ పార్క్ కార్మికుల కూలీ పెంచాలి

తంగళ్లపల్లి: టెక్స్‌టైల్ పార్క్‌లో పనిచేస్తున్న కార్మికులకు రోజుకు రూ.వెయ్యి వేతనం వచ్చేలా కూలీ పెంచాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్ అన్నారు. గురువారం మండలంలోని బద్దెనపల్లి–సారంపల్లి టెక్స్‌టైల్ పార్క్‌లో యూనియన్ అధ్యక్షుడు కూచన శంకర్ ఆధ్వర్యంలో కార్మికులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. 2023 బతుకమ్మ చీరల, బ్లౌజ్‌పీస్ వస్త్రానికి సంబంధించిన 10శాతం యారన్ సబ్సిడీ, త్రిఫ్ట్ నేతన్న పొదుపు పథకం గురించి చర్చించారు. ప్రైవేట్ వస్త్రం కూలి ఒప్పందం గడిచి 15 నెలలు అవుతుందని, ఇప్పటి వరకు కూలీ పెంచకపోవడం శోచనీయమన్నారు. కార్మిక నాయకులు సంపత్, శ్రీనివాస్, శ్రీకాంత్, అంజనేయులు, రామచంద్రం, వేణు, వెంకటేశం, అంబదాస్, రమేశ్, కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

• కేంద్ర మంత్రిని కలిసిన కళాకారులు

వేములవాడ: కేంద్ర హోంశాఖ మంత్రి బండిసంజయ్‌ని రాష్ట్ర కళాకారుల ఫోరం అధ్యక్షుడు యెల్ల పోచెట్టి కరీంనగర్‌లో గురువారం కలిశారు. అనంతరం రాజన్న ప్రసాదం అందజేశారు. ఆయనవెంట తెల్లం మురళిమధు, అధ్యక్షుడు బొడ్డు ఎల్లయ్య, వంగ సుధాకర్, పిన్నింటి హన్మాండ్లు, సత్రం సరిత, ఇతర కళాకారులు ఉన్నారు.

• రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలి

సిరిసిల్లటౌన్: జిల్లాలో వానాకాల సీజన్‌కు సరిపడా యూరియాను అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి మూశం రమేశ్ అన్నారు. పట్టణంలోని అమృతలాల్ శుక్ల కార్మికభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర ఆరోపణలతో రైతులకు ఒరిగేదేమీ లేదన్నారు. ఇప్పటికూనా అధికారులు సీజన్‌కు సరిపడా యూరియా అందించాలని, లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట రైతులతో ధర్నా చేస్తామన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ, విమల పాల్గొన్నారు.

• ముగ్గురు దొంగల రిమాండ్

సిరిసిల్లక్రైం: బ్యాగులోని బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లిన దొంగలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిర్మల్‌కు చెందిన పడాల స్రవంతి ఈనెల 13న సిరిసిల్లలో పెళ్లికి హాజరై తిరిగి బుధవారం వెళ్లేందుకు సిరిసిల్ల పాతబస్టాండ్‌లో బస్సెక్కింది. బ్యాగును పరిశీలించగా అందులోని 14 తులాల బంగారు ఆభరణాలు లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదుచ చేసింది. పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ను పరిశీలించి దొంగతనానికి పాల్పడిన వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్లకు చెందిన వల్లపు ఆంజనేయులు, వేములవాడ పట్టణం సాయినగర్‌కు చెందిన సంకంట్ల రాజేశ్వరి, విద్యానగర్‌కు చెందిన డొక్క బాలవ్వను పట్టుకుని రిమాండ్ తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. 14తులాల బంగారుఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

• అంబులెన్స్‌లో ప్రసవం

చందుర్తి: సనుగుల గంగిరెద్దులకాలనీకి చెందిన టేకుమల్ల శిరీష(22) గురువారం తెల్లవారుజామున పురిటినొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. వేములవాడ సివిల్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. శిరీషకు ఆడపిల్ల జన్మించగా వారిని వేములవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. డెలివరి చేసిన పైలెట్ పంతంగి మహేశ్, ఈఎంటీ గణేశ్‌ను వైద్యాధికారులు అభినందించారు.

• ఇసుక ట్రాక్టర్ పట్టివేత

బోయినపల్లి: రామన్నపేట పరిసరాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఆర్ఐ మనోజ్‌కుమార్ గురువారం తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా వేములవాడ నుంచి రామన్నపేటకు ఇసుక తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

చిత్రలేఖన పోటీలు

ఇల్లంతకుంట: మండలంలోని అనంతగిరి పాఠశాలలో గురువారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో పదో తరగతి విద్యార్థి శ్రీవిద్య ప్రతిభ చూపగా విద్యార్థినిని ప్రధానోపాధ్యాయుడు ఎండీ గౌస్ ఉపాధ్యాయులు, పలువురు అభినంచారు.